ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

బీరప్ప జాతరకు రూ.45వేల విరాళం అందజేస్తున్న దాత వడ్ల సత్యనారాయణ

షాబాద్, నవంబర్ 18: ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలని కుర్మ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూద యాదయ్య, హైతాబాద్ మాజీ సర్పంచ్ ర్యాకల శేఖర్ అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్‌లో బీరప్ప జాతరకు అదే గ్రామానికి చెందిన దాత వడ్ల సత్యనారాయణ రూ.45వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి దాతలు విరాళం అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజూగౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



కరాటే శిక్షణలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంగాజగదీశ్‌యాదవ్

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 18: బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంగాజగదీశ్ యాదవ్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో ఎదురయ్యే ఘటనలు ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆత్మరక్షణ శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. 6నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు వారంలో మూడుసార్లు కరాటే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ సుశీల, కౌన్సిలర్ బాలరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మైసిగండి మైసమ్మతల్లి ఉత్సవాలు

శత చండీహోమంలో పాల్గొన్న తహసీల్దార్ జ్యోతీఅరుణ్‌కుమార్ దంపతులు

కడ్తాల్, నవంబర్ 18: మండల పరిధిలోని మైసిగండి మైసమ్మతల్లి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మైసమ్మ ఆలయ ఆవరణలో శతచండీ హోమం నిర్వహించారు. హోమంలో తహసీల్దార్ జ్యోతీఅరుణ్‌కుమార్ దంపతులు, ఆలయ నిర్వాహకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలీపంతూనాయక్, ఈవో స్నేహలత, ఆలయ నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఆలయ అర్చక సిబ్బంది యాదగిరిస్వామి, రాములు, కృష్ణ, చంద్రయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, హర్షవర్ధన్, విజయ్, రామకృష్ణ, మహేశ్, కుమారస్వామి, భక్తులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చెరువుల్లో చేపల పిల్లలు విడుదల
- బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

పహిల్వాన్ చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

షాబాద్, నవంబర్ 18: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి మండల కేంద్రంలోని పహిల్వాన్ చెరువు, చందనవెల్లి పెద్ద చెరువులో సబ్సిడీ చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. చెరువుల్లో పెంచిన చేప పిల్లలను స్థానికులకు ఉపయోగపడేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప జాతరలో..

షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్‌లో నిర్వహించిన బీరప్పస్వామి జాతరలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. బీరప్ప ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. కుర్మ సంఘం సభ్యులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో కుర్మ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాదయ్య, మాజీ సర్పంచ్ శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

జానమ్మ చెరువును మరింత సుందరీకరణ చేస్తాం

జానమ్మ చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్/షాద్‌నగర్ రూరల్, నవంబర్ 18: మున్సిపాలిటీ పరిధిలోని జానమ్మ చెరువును సుమారు రూ. 2కోట్లతో సుందరీకరణగా తీరిదిద్దుతామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జానమ్మ చెరువు వద్ద సుందరీకరణ పనులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు వద్ద ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. అలాగే కిష్టన్‌నగర్ శివారులోని వేద పాఠశాలకు విచ్చేసిన కాశీ జగద్గురు చంద్రశేఖర శివాచార్యస్వామి ఆశీస్సులు తీసుకున్నారు. వేద పాఠశాల ఆవరణలోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ఏడాది పాటు ప్రతి సోమవారం అర్చన కోసం రూ.లక్షా25వేల చెక్కును జగద్గురుకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్లు శ్రావణి, శారద, శ్రీనివాస్, నాయకులు బాబర్‌ఖాన్, చెన్నయ్య, జమృత్ ఖాన్, ఇబ్రహీం, శేఖర్, మురళి, దిలీప్, మాధవులు పాల్గొన్నారు.

రాజగోపుర నిర్మాణ పనులు ప్రారంభం

షాద్‌నగర్ పట్టణంలోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరం రాజగోపుర నిర్మాణ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి రూ. లక్షా11వేలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ నాయకుడు అశోక్ రూ.5లక్షల విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ విశ్వం, మాజీ ఎంపీపీ ప్రకాశ్‌గౌడ్, అర్చకులు రవి శర్మ, సంతోశ్‌శాస్త్రి, సునీల్, విజయ్, నాయకులు చెన్నయ్య, రాజు, రాజేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

షాద్‌నగర్ రూరల్, నవంబర్ 18: రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి నిశాంత్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఎలికట్టలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద గరిష్ట ధరతో పాటు బోసస్ రూ.500 చెల్లించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఈవో రఘునందన్, ఏఈవో తేజ్‌కుమార్ పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



కడ్తాల్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, నవంబర్ 18: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కడ్తాల్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, ఏడీఏ ఆదిలక్ష్మితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్, వైస్ చైర్మన్ సత్యం, ఏవో శ్రీలత, ఏఈవోలు రమేశ్, అభినవ్‌రెడ్డి, వందన, అనూష, సీఈవో దేవేందర్, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, వెంకటేశ్, వెంకట్‌యాదవ్, సేవ్యానాయక్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, వేణు పంతులు, శేఖర్‌గౌడ్, శంకర్, నాయకులు భాస్కర్‌రెడ్డి, లాయక్‌అలీ, హన్మానాయక్, నరేందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, జహంగీర్‌అలీ, సత్యంయాదవ్, రాజేందర్‌గౌడ్, యాదయ్య, జంగారెడ్డి, రాములుయాదవ్, మల్లేశ్‌గౌడ్, బాబా, భిక్షపతి, లక్పతీనాయక్, రామకృష్ణ, రాజేశ్, ఇమ్రాన్, షాబుద్దీన్, సుమన్, రాంచందర్, ప్రభులింగం, గాంస్యానాయక్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మాడ్గుల : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మండల పరిధిలోని సుద్దపల్లి మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్ గౌడ్, కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బిళ్లంటి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్దార్‌నగర్‌లో వడ్ల కొనుగోళ్లు ప్రారంభించాలి

మాట్లాడుతున్న సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ దేవేందర్

షాబాద్, నవంబర్ 18: సర్దార్‌నగర్ మార్కెట్‌లో వడ్ల కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సీపీఎం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్దార్‌నగర్ మార్కెట్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించకపోవడంతో రైతులు వరికోతలు కోసి 15నుంచి 20 రోజులు అవుతున్నదని తెలిపారు. ఆ ధాన్యాన్ని ఎక్కడ అమ్ముకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమం లో సీపీఎం నాయకులు శ్రీనివాస్, నర్సింహ పాల్గొన్నారు.



రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆసరా పింఛన్‌దారులు

ఆసరా పింఛన్‌దారులను మోసం చేసిన సర్కార్

- దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య
- రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు

ఆదిబట్ల, నవంబర్ 18: ఆసరా పింఛన్‌దారులను రేవంత్‌రెడ్డి సర్కార్ మోసం చేసిందని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. సోమవారం రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రూ.4వేలు పింఛన్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మర్చిపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. వెంటనే హామీలను అమలు చేయనిపక్షంలో 18 నుంచి 23 వరకు అన్ని కలెక్టరేట్ల ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారని తెలిపారు. అప్పటికీ స్పందించకపోతే ఈ నెల 26న చలో హైదరాబాద్ చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రావుళ్ల బాబు, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యాచారం జంగయ్య, గువ్వల యాదయ్య, బాలరాజ్, రాములు, శంకర్, ఉపేందర్, ఈశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రూట్ మార్కెట్ ఏజెంట్స్ సమస్యలు పరిష్కరించాలి



గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఆర్కేపురం, నవంబర్ 18 : తెలంగాణ ఫ్రూట్ మార్కెట్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించాలని సోమవారం గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే మామిడి సీజన్‌లో బాట సింగారం మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొహెడకు తరలించి అక్కడ తాత్కాలిక షెడ్లను నిర్మించి ఏజెంట్స్ సమస్యలను పరిష్కరించాలని చైర్మన్‌ను కోరినట్లు తెలిపారు. అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించి కొహెడలో నూతన మార్కెట్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సహకారంతో అతి త్వరలోనే షెడ్లను ఏర్పాటు చేయించడంతో పాటు నూతన మార్కెట్ నిర్మాణ పనుల శంకుస్థాపన కోసం కృషి చేస్తానని చైర్మన్ చెప్పినట్లు ఏజెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. గతంలో ఎంతో మంది మార్కెట్ కమిటీ చైర్మన్లుగా చేశారని, ఒక్కరూ కూడా తమ సమస్యలను పరిష్కరించలేదని రైతులు, ఏజెంట్స్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఫ్రూట్ మార్కెట్ కమిషన్ ఏజెంట్స్ అధ్యక్షుడు మహ్మద్ అమ్జద్, ఉపాధ్యక్షుడు క్రాంతి ప్రభాత్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్ అలీ, కోశాధికారి మాలే అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ తోట నాగరాజు, మహ్మద్ అబ్దుల్ రహీం, ఈసీ మెంబర్స్ అస్రఫ్, ఖయ్యూం తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

యాచారం, నవంబర్ 18: మండల పరిధిలోని కొత్తపల్లి, మొండిగౌరెల్లి గ్రామాల పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఇన్‌చార్జి ఏఈ జీవన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా కొత్తపల్లి, మొండిగౌరెల్లి గ్రామాలతో పాటు వాటి పరిధిలోని వ్యవసాయ పొలాలకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

మంచాలలో...

మంచాల : మంచాల సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ వైర్ల మరమ్మతులతో పాటు చెట్ల కొమ్మలను కొట్టి వేస్తుండడంతో కరెంటు సరఫరాను నిలిపి వేస్తున్నామని ఏఈ బాజీసింగ్ తెలిపారు. ఈ నెల 19న ఆగపల్లి, 20న తాళ్లపల్లిగూడ, 21న మల్లికార్జున గూడ, ఆగపల్లి గ్రామాల్లో ఉదయం 11 నుంచి 4.30గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తాటి చెట్టు పై నుంచి పడి.. గీత కార్మికుడు మృతి

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 17: తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి ఓ గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని బాచారం గ్రామానికి చెందిన అబ్బగోని శంకరయ్య గౌడ్ (60) సోమవారం తాటి కల్లు గీసేందుకు ఊరి చివర ఉన్న చాకలిబండ ప్రాంతానికి వెళ్లాడు. అదే సమయంలో కుటుంబ సభ్యులు ఇతర పనులపై హైదరాబాద్ వెళ్లారు. కుటుంబ సభ్యులు సాయంత్రం తిరిగి వచ్చేసరికి శంకరయ్యగౌడ్ కనిపించలేదు. ఫోన్ చేసినా స్పందించకపోవడంతో స్థానికులతో కలిసి చుట్టుపక్కల వెతికారు. చాకలిబండ వద్ద తాటి చెట్టు కింద తీవ్రగాయాలతో మృతి చెంది కనిపించాడు. ఉదయం వెళ్లినప్పుడే తాటి కల్లు గీసేందుకు చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి, తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

విద్యుత్ దీపాల వెలుగులో మైసిగండి మైసమ్మ ఆలయం

ఆలయాలకు కార్తిక శోభ

కడ్తాల్, నవంబర్ 18: మండల పరిధిలోని పలు ఆలయాలు కార్తిక శోభను సంతరించుకున్నది. కార్తిక మాసం సోమవారాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రమిదలను వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి వారోత్సవాలు

సమావేశంలో మాట్లాడుతున్న మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు పుష్పలత

చేవెళ్లటౌన్, నవంబర్ 18: ఇందిరా మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మహిళలను సంఘంలో చేర్చుకోవాలని మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు పుష్పలత సభ్యులకు సూచించారు. సంఘంలో ప్రతి మహిళకు రూ.10లక్షల ప్రమాద బీమాతోపాటు రూ.2లక్షల వరకు రుణ బీమా వర్తిస్తుందన్నారు. చిరు వ్యాపారులను మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ద్వారా గుర్తించి వారికి సంఘాల ద్వారా రుణాలను ఇప్పిస్తామన్నారు. బ్యాంకు రుణాలు ప్రతి సభ్యురాలికి అందేలా చూడాలన్నారు. నాటు కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు మహిళా శక్తి క్యాంటీన్‌కు వడ్డీ లేని రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల సంఘాల ప్రతినిధులు, ఎంఎస్ సిబ్బంది, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలి

రంగారెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆదిబట్ల, నవంబర్ 18: ప్రజా సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ కోరారు. ఈ మేరకు ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం, ప్రతి గ్రామంలో దవాఖాన, ఉపాధి అవకాశాలు, సాగునీటి సౌకర్యంతో పాటు ఎకరా భూమి, అర్హులైన వారికి 200 గజాల ఇంటి స్థలంలో నాలుగు గదుల ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ పథకాలకు పూలే, అంబేద్కర్, సాహు మహరాజ్, కాన్షీ రాంల పేర్లు పెట్టి పకడ్బందీగా అమలు చేసే పేద, మధ్య తరగతి ప్రజలకు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రవీందర్, జిల్లా కన్వీనర్ అమరేందర్, నాయకులు రాము, నాగార్జున, రంజిత్, భాస్కర్, చక్రపాణి, ఓంకార్ పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపీని కలిసిన నాయకులు



ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

చేవెళ్లటౌన్, నవంబర్ 18: చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో పాటు మండల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చేవెళ్లలో శ్మశానవాటిక వద్ద అండర్ పాస్ కావాలని ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించి అండర్ పాస్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు మండల నాయకులు తెలిపారు. రెండు వారాల్లో చేవెళ్ల బీజాపూర్ – జాతీయ రహదారి పనులు ప్రాంభమవుతాయని ఎంపీ తెలియజేశారని వారు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మీరమణా రెడ్డి, కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ మాణిక్యారెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు రాందేవ్ రెడ్డి, మల్లారెడ్డి, నాగరాజ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మల్కీజ్‌గూడ బుక్ కీపర్‌పై విచారణ

యాచారం, నవంబర్ 18: మండల పరిధిలోని మల్కీజ్‌గూడ బుక్ కీపర్ రాణి అవినీతి అక్రమాలకు పాల్పడిందంటూ ఇందిరా గ్రూప్ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గ్రూప్ సభ్యుల ఫిర్యాదు మేరకు ఐకేపీ ఏపీఎం సుదర్శన్‌రెడ్డి, సీసీ జంగయ్య, ఎస్‌బీఐ మేనేజర్ ఝాన్సీరాణి గ్రామంలోని డ్వాక్రా సంఘం భవనంలో సోమవారం గ్రామస్తులు, డ్వాక్రా సంఘాల మహిళల ఆధ్వర్యంలో బహిరంగ విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన 15మంది ఇందిరా డ్వాక్రా గ్రూపు సభ్యులుండగా వారిలో 8మంది వృద్ధాప్యంతో గ్రూపులో అర్హత కోల్పోయారు. గ్రూపునకు లోన్ మంజూరు కావడంతో ఎనిమిది మంది స్థానంలో వారికి కాకుండా రుణాన్ని వేరే గ్రామాలకు చెందిన అనర్హులకు అందజేసి అక్రమానికి పాల్పడినట్లు తెలిపారు. ఎనిమిది మంది ఫోర్జరీ సంతకాలతో వీబీకే అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. బ్యాంకు మేనేజర్ వీబీకే తీర్మానం మాత్రమే చూసి అనర్హులకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు మహిళలు ఆరోపించారు. సుమారు రూ.20లక్షల వరకు అక్రమాలు జరిగాయని డ్వాక్రా మహిళలు ఆరోపించారు. దీంతో పాటు గ్రామానికి చెందిన శ్రీవల్లి, గులాబి, సరస్వతి, లక్ష్మి, అజంతా గ్రూపు సభ్యుల తీర్మానం లేకుండా ఇతరులకు రుణాలు మంజూరు చేసినట్లు డ్వాక్రా మహిళలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రుణాలు ఇతరుల పేరు మీద తీసుకున్నట్లు వీబీకే రాణి ఒప్పుకున్నదని, స్వాహా చేసిన డబ్బులను తిరిగి 2నెలల్లో చెల్లిస్తానని ఒప్పుకొన్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన 27గ్రూపులకు సంబంధించి అక్రమాలు జరిగాయని పూర్తి స్థాయిలో విచారణ జరిపి అవకతవకలు జరిగిన పూర్తి డబ్బులను రికవరీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు. ఐదేండ్ల నుంచి సుమారు కోటి రూపాయల వరకు అక్రమాలు జరిగినట్లు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. బ్యాంకు స్టేట్‌మెంట్‌ను తీసి విచారణ చేయాలని కోరారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి మహిళలకు న్యాయం చేస్తామని ఏపీఎం హామీ ఇచ్చారు.



మల్కీజ్‌గూడలో బహిరంగ విచారణ చేపట్టిన అధికారులు